పెన్సిల్ మర

కుంభం జయరామిరెడ్డి

గోపికి ఆ రాత్రంతా సరిగ్గా నిద్రపట్టలేదు. ఎప్పుడు తెల్లవారుతుందా, ఎప్పుడు స్నేహితులకు తన క్రొత్త పెన్సిలు మర చూపిద్దామా అని ఉబలాటపడుతున్నాడు. గోపీవాళ్ళనాన్న ఆరోజే గుంటూరునుంచి వచ్చారు. వస్తూ గోపీకోసం ఒక పెన్సిలుమర పట్టుకొచ్చారు. ఆ మర చూడగానే గోపి ఎగిరిగంతేశాడు ఎవరూచూడకండా పెన్సిలు ముక్కు విరగ్గొట్టి, క్రొత్తమరతోటి మళ్ళీ చెక్కటం మొదలెట్టాడు. క్షణంలోనే పెన్సిలు ముక్కు పొడవుగా వచ్చేసింది. గోపీకి తృప్తికలుగలేదు, మళ్ళీ విరగ్గొట్టాడు. మళ్లీ చెక్కాడు. అరగంట గడిచేప్పటికి నిండుపెన్సిలు సగానికి తయారైంది. ఇంతలో అమ్మ అన్నానికి పిలిచింది. అన్నం కూడ సరిగ్గా తిన బుద్ధిపుట్టలేదు. తన క్రొత్త పెన్సిలు మరతో స్నేహితుల్ని ఎలా ఆకర్షించాలా అని ఆలోచిస్తూ పడుకొన్నాడు. చివరకు నిద్రపోయాడు. ఒక గమ్మత్తైన కలవచ్చింది. కలలో పెన్సిలు మరకూడ కనిపించింది.

ఆరుగంటలకు అమ్మ లేపకుండానే గోపీకి మెలకువొచ్చింది. ప్రతిరోజూ అరగంటలేటుగా, ఎనిమిదిన్నరకు బడికివెళ్లే గోపి ఈ రోజు ఏడింటికే బయలుదేరాడు. బడి తలుపులు తీసే ఉన్నాయి, గాని అప్పటికి ఎవరూ రాలేదు. ఒళ్లో ఎవరూ లేకపోయేటప్పటికి గోపీకి కోపమొచ్చింది. "నేనే గనక పంతులుగారినైతే ఏడు దాటింతర్వాత వచ్చేవాళ్లనందరిని మోకాళ్లమీద కూర్చోపెడతాను" అనుకున్నాడు. ఎలాగైతేనేం చివరకు మెయిన్ గేట్లో మాటలు వినిపించాయి. గోపీ తొందరగా చాక్ పీసులు, దారాలు, బ్లేడులు మొదలగుసామాను పెట్టుకొనే పెట్రోమాక్సు లైటువత్తుల పెట్టెలోనించి జాగ్రత్తగా పెన్సిలు మర బయటకు తీసి, అటువేపు తిరిగి, పెన్సిలు చెక్కుకుంటున్నట్లు నటిస్తున్నాడు. దాసు, రాముడు ఇంకా నలుగురైదుగురు లోపలకొచ్చారు. "నేను సిరి, నువ్వుచుక్కా" అనుకొంటూ. కాని అప్పటికే వచ్చివున్న గోపీని చూసి టక్కున ఆగిపోయారు. రాముడు గోపీచేతిలోఉన్న మర చూశాడు. అంతకుముందెప్పుడూ వాడు అటువంటి మర చూడలేదు. (అది పల్లెటూరుబడి.) ఐదో తరగతిలోఉన్న పిల్లలందరిలోనూ అటువంటి మర గోపీ ఒక్కడిదగ్గరే ఉంది! గోపీ ఆ మరతో పెన్సిలు చెక్కటం అందరూ ఆశ్చర్యంగా చూస్తున్నారు. గోపీ సినిమా నడిపే వాడిలాగా ఠీవిగా నిలబడి పెన్సిలు చెక్కుతున్నాడు. ఆఖరుకు పెన్సిలును సున్నగా, సన్నగా చెక్కేసి స్నేహితులవంక గర్వంగా చూశాడు. ఆ దెబ్బతో స్నేహితులందరికీ గోపిమీద గౌరవం కలిగింది. ఎవరికీ నలిచి దుమ్మయినా పెట్టనిదాసు గోపీకి, ఉప్పూ కలిపిన చింతపండూ పొట్లంవిప్పి సగం పెట్టాడు. అదిచూచి రాముడు తన



దగ్గరున్న కందిపప్పంతా గోపీకే పెట్టేశాడు. గోపి విజయగర్వంతో హీరోలాగా నిలబడ్డాడు.

"నన్ను ఒక్కసారి దాన్ని పట్టుకొని చూడనియ్యవురా గోపీ?" అన్నాడు రాముడు జారిపోతున్న లాగును పైకి లాక్కుంటూ. గోపీ దాన్ని జాగ్రత్తగా రాముడిచేతులో పెట్టాడు. వాడు ఇంకా జాగ్రత్తగా దాన్నిచూసి మళ్లీ గోపికి ఇచ్చాడు.

సిరోలిన్

మీదగ్గుయొక్క మూలకారణం నిర్మూలించును

"మరే, మరే, నన్నూ చూడనియ్యవ్?" చింతపండు పెట్టాను కదా అనే నమ్మకంతో దాసుకూడ అడిగాడు, ముక్కు పైకి ఎగపీల్చుకొంటూ. గోపీకి వెంటనే ఒకవిషయం గుర్తుకొచ్చింది. మొన్న దాసు ఒక చుక్కాని తీసుకొచ్చాడు. దాన్ని చూడనిమ్మని గోపీ ఎంత బ్రతిమాలినా ఇవ్వనంటే ఇవ్వనన్నాడు. ఆవిషయం గోపీ మనసులో ఉంది.

"ఇయ్యను" అన్నాడు గోపి.

"మరే నా చుక్కాని చూడనిస్తాగా"

చుక్కాని పాతబడిపోయింది. దాన్ని చూడాలనే కోరిక ఇప్పుడు గోపీకి లేదు. "ఉహుం" అన్నాడు.

దాసుకు ఆతృత ఎక్కువైంది. ఎలాగైనా ఆ పెన్సిలు మరనుసంపాదించాలనేకోరిక కలిగింది. కాసేపు ఆలోచించాడు.

"మరే నా చుక్కాని, రెండు బలపాలు ఇస్తాను. నీ పెన్సలుమర ఇస్తావా?" అన్నాడు దాసు.

"ఇయ్యను" అన్నాడు గోపి దృఢంగా.

గోపీ ఇవ్వనంటున్నకొద్దీ దాసుకు కావాలనేకోరిక ఎక్కువౌతూంది. మొదట అడిగినరేటుకు ఒక తళుకుకాగితం కలిపి మొత్తం - ఒక చుక్కాని, ఒక తళుకుకాగితం, రెండు బలపాలు ఇస్తానన్నాడు. కాని గోపీ ఒప్పుకోలేదు. దాంతో గోపీ ప్రతిభ ఎక్కువైంది. పిల్లలందరిలోనూ గోపికి ఒక ప్రత్యేకస్థానం ఏర్పడింది. అవును మరి. అంతమందిపిల్లల్లోనూ, పెన్సిలుమర వున్నవాడు గోపీ ఒక్కడేనయ్యె!

ఇదంతాచూసి దాసుకు కోపం వచ్చింది. ఏడుపుగూడ వచ్చేసింది.

"మరే మానాన్నకి చెప్పి నేనూ కొంటాగా అటువంటిది" అన్నాడు ఏడుపుముఖంపెట్టి.

"కొనుక్కో, ఫో" గోపీ అన్నాడు నిర్లక్ష్యంగా.

ఇంతలో పంతులుగారొచ్చారు. అందరూ గప్‌చిప్‌గా బల్లలమీద కూర్చున్నారు. పంతులుగారు కళ్ళజోడు సరిజేసుకొని, ఒక్కపట్టు నస్యం పీల్చారు. కాళ్లు రెండూ టేబిలుమీదపెట్టి 'చదవరా' అన్నాడు ముందువరసలోకూర్చున్న కుర్రవాణ్ణి ఉద్దేశించి.

గోపీ తన పెన్సిలు మరను, అందరూ చూడటానికిగాను బల్లమీదపెట్టి పాఠం వింటున్నట్లు నటిస్తున్నాడు. కుర్రవాళ్ళ కళ్ళన్నీ పెన్సిలుమరమీదనే ఉన్నాయి. బడి వదిలిపెట్టాక పిల్లలందరూ మళ్ళీ గోపీచుట్టూ చేరారు.

నాలుగైదు రోజులు గడిచిపోయినై. గోపీకి క్లాసులో పలుకుబడి ఎక్కువౌతూంది. పిల్లలందరూ గోపీనేస్తానికే వస్తున్నారు. గోపీ ఒక్కసారి పెన్సిలు చెక్కిపెట్టినందుకు పది బలపాలు తీసుకొంటున్నాడు. ఇప్పటికే నూట అరవై బలపాలు పోగయినాయి. కాని దాసుమాత్రం గోపీతో సరిగ్గా మాట్లాడటం లేదు. ఒకరోజు రాముడు గోపీదగ్గరకొచ్చి "చూశావ్‌రా? నీ మర చూస్తే దాసుగాడికళ్లు కుట్టినయ్. దిష్టికూడ తగులుతుంది" అన్నాడు రహస్యంగా.

"నిజమేరా!" గోపిగూడ అలాగే అనుకొన్నాడు.

ఒకరోజు గోపి బడికి వచ్చేటప్పటికి దాసు చుట్టూ చాలమంది పిల్లలు గుంపుగూడి ఉన్నారు. గోపీనిచూసి కొంతమంది ఇటు తిరిగారు. గోపీ ఏమిటా అని ఆలోచిస్తున్నాడు. దాసు చేతిలో ఒక పెన్సిలు మర పట్టుకొని సగర్వంగా గోపీవంక చూస్తున్నాడు. గోపీకి ఆశ్చర్యం వేసింది. తన సామాన్ల పెట్టెతీసి చూశాడు. దానిలో పెన్సిలుమర కనిపించ లేదు. దాసుకు దగ్గరగావచ్చి అతనిచేతిలో మర వంక చూశాడు. అది తనదే! అదేరంగు - ఎఱుపు! గోపీకి పట్టరానికోప మొచ్చింది. ఐతే దాసు దొంగతనం చేశాడన్నమాట! ఇంకా చూడు సిగ్గులేకుండా ఎలా చూస్తున్నాడో! గోపికి ఉద్రేకంలో ఒళ్లు తెలియలేదు. దాసు మీద కొస్తూ "నామర నాకిచ్చెయ్" అని అరిచాడు. దాసుముందు తెల్లబోయి అంతలోనే తేరుకుని పెన్సిలుమరను జేబులో వేసుకున్నాడు.

గోపీ కోపంతో "చూడరా రాముడూ! నామర దొంగిలించి ఇంకా భయంలేకుండా బడికిగూడ తీసుకొచ్చాడు. దొంగవెధవ!" అన్నాడు.

"కాదురా. మరే నిన్న మా నాన్న కొనుక్కొచ్చాడు. కావాలంటే కిష్టాయ్ నడుగు. ఏంరా కిష్టాయ్" అన్నాడు దాసు.

కిష్టాయ్ నిజమేనని తల ఊపాడు. కాని గోపీ నమ్మలేదు. అన్నీ అబద్ధాలు. నాది నాకిచ్చెయ్" అని దాసు మీద విరుచుకపడ్డాడు. దాసు గోపి ముఖంమీద గిచ్చాడు. ఇద్దరూ దెబ్బలాటకు దిగారు. యుద్ధం భీకర ఘట్టంలోపడేటప్పటికి 'పంతులు గారు, పంతులుగారు' అని కేకలు



పెర్టుసిన్ "టెష్‌నర్"

అరవై సంవత్సరములపైనుంచి అన్ని విధములయిన దగ్గులతో, కోరింత దగ్గుతోసహా, బాధపడుచున్నవారికి, పెర్టుసిన్ త్వరితముగాను, క్షేమముగాను స్వస్థత చేకూర్చినది. పెర్టుసిన్ కొనుడు!

infa

అందరు కెమిస్టుల వద్దను లభించును

ఎటెఫా లిమిటెడ్, షాన్ లీచ్‌టెన్‌స్టెయిన్, స్విస్ కస్టమ్ అండ్ ఎకనామిక్ టెర్రిటరీ వారితో చేసుకున్న ఒడంబడిక ప్రకారము, యిండియాలో **ఇన్‌ఫా లిమిటెడ్**, పోస్టు ఆఫీసు బాక్సు నెం. 1041, బొంబాయి-1 వారిచే తయారయినది.

ILY-7 TEL

పెన్సిల్ ముక్క

వినిపించాయి. నిమిషంలో క్లాసంతా నిశ్శబ్దమైపోయింది. గోపీ బుగ్గమీద కారే నెత్తురు మోచేత్తో తుడుచుకున్నాడు. దాసు చినిగిపోయిన చొక్కాని ఏడుపుముఖంతో చూసుకొంటున్నాడు. పంతులుగారు ఒకపట్టు నశ్యంపీల్చి, బెత్తాంతో బల్లమీద గట్టిగాకొట్టి 'ఏమిటిదంతా' అని అరిచాడు. ఎవరూ మాట్లాడలేదు. పంతులుగారు గోపీకేసిచూసి "చెప్పవేంరా దున్నపోతా," అన్నాడు.

గోపీ ఏడుస్తూ "దాసు నా పెన్సిలుమర తీసుకొన్నాడండి" అన్నాడు.

"ఏంరా దొంగవెధవా?" అన్నాడు పంతులు దాసువంక చూసి.

"ఒట్టిదేనండీ. మరే నిన్నే, మా నాన్నే, గుంటూరులో కొనుక్కొచ్చాడండి" అన్నాడు దాసు ఏడుపు దిగమింగుకొంటూ.

పంతులుగారికి ఏమీతోచలేదు. ఒకపట్టు ఘాటైన నస్యం పీల్చి ఆలోచించి, చివరకు మిగతాపిల్లల్ని అడిగారు. పిల్లలంతా — ఒక్క కిష్టాయిస్తప్ప — పెన్సిలుమర గోపీదేనని సాక్ష్యం చెప్పారు. పంతులుగారు ఆ మరను గోపీకి ఇప్పించారు. దొంగతనంచేసినందుకు దాసును మోకాళ్లమీద నిలబడమని ఆజ్ఞా

నాలుగు ఔషధములు కలిసినది

అనాసిన్ విజ్ఞాన శాస్త్రయుక్తంగా నాలుగు మందులు కలియకతో తయారింపబడినది. త్వరితంగా బాధనివారణ యిచ్చుటకు కారణం ఇందులో కలిసియుండు ఈ ఔషధములే :

1 క్వినైన్: అధిక శక్తినిచ్చు ఔషధమని మరియు జ్వరనివారణియని ప్రఖ్యాతిగాంచిన ఔషధ సమ్మేళనం. జ్వరాన్ని తగ్గించడంలో సాటి లేనిది.

2 కఫీన్ : బలహీనానికి మరియు చిక్కిపోయిన ఎందులకు తగిన ఔషధమని విరివిగా వాడబడుచున్నది.

3 ఫినాసిటిన్ : తీవ్రమైన బాధా నివారణి మరియు జ్వర నివారణియని ఖ్యాతిచెందినది.

4 అసిటైల్ సాలిసిలిక్ ఆసిడ్ : ఇది తలనొప్పి, మరియు ఆలాటి వివిధ బాధలను పోగొట్టుటకు ఉపయోగబడుచున్నది.

వైద్యశాస్త్ర రీత్యా లేక సమ్మేళన శక్తిచేత అనాసిన్ మాత్రం, త్వరితంగాను, నిరపాయంగాను, దృఢంగాను, బాధలనుండి, తలనొప్పి, జలుబు జ్వరం, దంతపు పోట్లు, కండరముల పోట్లు, వాయువు నొప్పులు మొదలగుబాధలను నివారించును.

ఎల్లప్పుడును
అనాసిన్
బిళ్లలే
కావలేననికోరండి

12 మాత్రలుగల పొట్లములందును, మరియు 32 మాత్రలు గల అవసరింపదగిన డబ్బాలందును దొరకును.

పించారు. దాసు పాపం చేసేదేమీ లేక మోకాళ్లమీద నిలబడ్డాడు. గోపీ తగిలిన దెబ్బలు మర్చిపోయి, గర్వంగా నవ్వుతూ దాసువంక చూశాడు. 'నా గొప్పతనంచూడ' మన్నట్లుగా. దాసు లోలోపలే వెక్కి వెక్కి ఏడుస్తున్నాడు. బడి ఒదిలినతరువాత దాసు ఎవరితోనూ మాట్లాడకుండా, కళ్లు తుడుచుకొని ఇంటిముఖం పట్టాడు.

రెండురోజులతరువాత గోపి కాపీ పుస్తకం కనిపించలేదు. గోపీ ఇల్లంతా వెదికాడు. ఎక్కడా కనిపించలేదు. ఈ సంగతి మరునాడు రాముడితో చెప్పాడు.

"ఆ దాసుగాడే మళ్లీ తీసుకొని ఉంటాడు. నువ్వు పంతులుగారితో చెప్పి మోకాళ్లమీద కూర్చోపెట్టించావని అనలే కోపంగా వున్నాడు" అన్నాడు రాముడు. దాసుగాడికి ఏవిధంగా తగినశాస్తి చేయాలా అని ఇద్దరూ తీవ్రంగా ఆలోచించారు. చివరకు ఒక నిశ్చయానికి వచ్చారు.

మరునాడు క్లాసులో, దాసు బయటికి వెళ్లినపుడు రాముడు వాడి లెక్కల పుస్తకంతీసి గోపీకిచ్చాడు. బడి ఒదిలిపెట్టినతరువాత దాసు తన పుస్తకాలన్నీ చూసుకొన్నాడు. లెక్కలపుస్తకం లేదు. కాని దొంగచూపులుచూస్తూ ఇంటికి వెళ్తున్న గోపీని చూశాడు. అనుమానం తీరిపోయింది. అంతలోనే గోపీ చాలదూరం వెళ్లిపోయాడు. పంతులుగారితో చెప్పినా దాసు మాట నమ్మరు. పైగా దాసునే తంతారు. అందుచేత పాపం దాసు గప్‌చిప్‌గా నోరుమూసుకొని ఊరుకొన్నాడు.

సాయంత్రం బళ్లో పంతులుగారు, ఇంటికిచ్చిన లెక్కలు చూపించమని అడిగారు. పిల్లలంతా చూపించారు. రాముడూ, గోపీ, దాసు వంక చూస్తున్నారు. పంతులుగారు దాసునుగూడ చూపించమన్నారు. కాని దాసుదగ్గర పుస్తకం లేదు. ఎక్కడో పోయిందని చెప్పాడు. కాని పంతులుగారు దాసుమాట నమ్మలేదు. చచ్చేటట్లు బెత్తంతో కొట్టి గోడకుర్చీ వేయించారు. ఐనా పాపం దాసు ఒక్కమాటగూడ గోపీమీద చెప్పలేదు. ఏడుస్తూ అలాగే గోడకుర్చీ వేశాడు. అది చూసింతర్వాత గోపీ మనస్సు కరిగిపోయింది. నిజం చెబుదామా అనుకొన్నాడు. కాని వెంటనే, దాసు తన పెన్సిలు మర దొంగిలించటం గుర్తుకొచ్చింది. గోపీ మెదలకుండా ఊరుకొన్నాడు. బడి ఒదిలినతరువాత దాసు వెక్కి వెక్కి ఏడుస్తూ ఇంటికి పోయాడు. గోపీగూడ బరువెక్కిన గుండెతో ఇంటికి చేరాడు.

వసారాలో గోపీతల్లి పాపను ఒళ్లో కూర్చోబెట్టుకొనిఉంది. గోపీని చూసి "వెధవా. ఇంట్లో ఎక్కడ చూసినా నీసామానే! ఇలా పారేస్తావు మళ్లీ కొనమని ఏడుస్తావు! ఇదుగో ఈ పెన్సిలు మర తీసుకో. కొంచెంవుంటే పాప దీన్ని మింగి చేసేదే" అంటూ గోపీ చేతికి ఎఱ్ఱని పెన్సిలు మర ఇచ్చింది. గోపీకి ఆశ్చర్యం వేసింది. తను పెన్సిలు మర ఎప్పుడు బయటవేశాడో గుర్తు లేదు. అమ్మ ఇచ్చేదాకా తన పెట్టెలోనే ఉందనుకొంటున్నాడు! వెంటనే మర తీసుకొని సామాన్ల పెట్టెలో వేద్దామని పెట్టె తెరిచాడు. కానీ ఆశ్చర్యమేమంటే తనమర తన పెట్టెలోనే ఉంది! మరి రెండో మర ఎక్కడనుంచి వచ్చింది? - గోపీ ఆలోచించాడు. దాసు వాళ్ళనాన్న కొన్నాడని ఎంతచెప్పినా నమ్మలేదు. ఐతే నిజంగా ఆమర దాసుదే నన్నమాట! కిష్టాయ్‌మాటలుగూడ అబద్ధమనుకొన్నాడు. గోపీ తల తిరిగిపోయింది. దాసు వెక్కి వెక్కి ఏడవటం, తను వాడిలెక్కల పుస్తకం దొంగిలించటం, వాడు ఏడుస్తూ గోడకుర్చీవేయటం అన్నీ గుర్తుకొచ్చాయి. గోపీ కళ్ల వెంబటి నీళ్లుకారినై. పుస్తకాలు ఇంట్లోకి విసరివేసి, రెండు పెన్సిలుమరలూ, పట్టుకొని గోపీ దాసు ఇంటివేపు పరుగు తీశాడు. ★

"అమ్మా! ఈ మబ్బులు ఎప్పుడూ ఇక్కడే ఉండవుగదా! ఎక్కడికిపోతాయి?"

"అవి గాలి వీచిన దిక్కుకు పోతుంటాయి. ఇంకా తెలుసుకోవాలంటే మీనాన్న ఇంటికి వచ్చినతరువాత అడుగు."

* * *

క్లాసులో అబద్ధమాడని వాళ్లను చెయ్యెత్తమన్నాడు మేష్టారు. వెనుకసీట్లో ఒక్క పిల్లవాడుతప్ప అందరూఎత్తారు.

మే: ఏమిరా అబ్బాయ్, నువ్వు చెయ్యెత్తలేదే?

పి. నేనబద్ధమాడదలచుకోలేదండీ.

—యం. నరసింహారావు, హైదరాబాద్.